విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 01 ఏప్రిల్ 2024 8 పేజీలు

నియంత జగన్‌ను సాగనంపండి

విశాలాంధ్ర-మార్కాపురం : గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో నియంత పాలన కొనసాగుతుందని దీంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారని, ఈ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం సాయంత్రం పట్టణంలో బహిరంగసభ జరిగింది. ముఖ్య అతిథిగా ఈ సభకు హాజరైన చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి కృష్ణా జలాలను అందించాలన్న లక్ష్యంతో వెలుగొండ ప్రాజెక్టుకు నాడు నేను శంకుస్థాపన చేశానని, తిరిగి నేనే ప్రారంభోత్సవం చేస్తానని అన్నారు. అలాగే పశ్చిమ ప్రాంత ప్రజల కోరిక మేరకు మార్కాపురాన్ని జిల్లాగా చేస్తానని, కావున మే 13న జరగబోవు ఎన్నికల పోలింగ్‌లో కందుల నారాయణరెడ్డి, మాగుంట శ్రీనివాసరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు మిగతా 2 లో ...

- జగన్ ఉంటే పరిశ్రమలు పారిపోతాయి
- నేను ఉంటే పరిశ్రమలు పరిగెత్తుకుంటూ వస్తాయి
- మాగుంట, కందులను గెలిపించండి
- 'వెలుగొండ'ను నేనే పూర్తి చేస్తా
- మార్కాపురాన్ని జిల్లా చేస్తా
- ఎన్నికల బహిరంగ సభలో చంద్రబాబు

వైసీపీకి మరోసారి అధికారం ఇవ్వండి

గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి
కుందూరు నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు :
రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నానని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన దూదేకుల ఆత్మీయ సమావేశంలో కుందూరు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే వైసీపీ ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన లబ్ధిదారులు జగనన్నకు వైసీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని, వైసీపీ పాలనలో మంచి జరిగిందంటేనే మమ్మల్ని ఆశీర్వదించమని కోరుతున్నామన్నారు. అనంతరం పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, దూదేకుల సంఘం సభ్యులు కుందూరు నాగార్జున రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, దూదేకుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : అధికారంలోకి రాగానే గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తానని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ 2వ రోజు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం, బాలత్రిపుర సుందరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామమైన మణికేశ్వరం ఎస్సీ కాలనీవాసులకు 5సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ నివేశన స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరమని తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నివేశన స్థలాలతో పాటు గృహాలను మంజూరు చేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గుండ్లకమ్మలో నీరు లేని కారణంగా నేడు జాలర్ల దుస్థితి దారుణంగా ఉందన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా మూడు గేట్లు పెట్టలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని మిగతా 2 లో ...

రాష్ట్రానికి పట్టిన శని జగన్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల :
ఐదేళ్లుగా రాష్ట్రానికి పట్టి పీడిస్తున్న శని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఘాటుగా విమర్శలు చేశారు. బాపట్లలో ఆదివారం రాత్రి ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగిన చంద్రబాబుకు బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, ఎంపీ అభ్యర్థి తన్నేటి కృష్ణప్రసాద్‌లు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రచారం రథంపై ప్రజలకు అభివాదం చేసుకుంటూ పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ జరిగిన బహరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ జగన్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవటం వలన రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందన్నారు. డిసెంబర్‌లో బాపట్లకు వచ్చానని మిచౌంగ్ తుఫాను దాటికి పంట పోలాలు అన్నీ మునిగిపోయాయని ప్రభుత్వం రైతన్నలు ఏ మాత్రం ఆదుకోలేదన్నారు. రైతులంటే గౌరవం లేని ప్రభుత్వం వైసీపీ అన్నారు. బాపట్లకు సీఎం జగన్ తుఫాను ముంపు ప్రాంతాలను పరిశీలించేందుకు వచ్చిన జగన్ పరదాలు కట్టుకుని రెడ్‌కార్పెట్ వేసుకుని వచ్చారని నేను పోలాల్లో దిగి అన్నదాతల పరిస్థితులను తెలుసుకున్నానన్నారు. సభలో యువత ఉత్సాహంగా కనిపిస్తుందని యువత ఎటు ఉంటే విజయం ఆ పార్టీదే అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఉత్సాహం చూస్తుంటే కుటమినీ ఎదుర్కోవటం ఎవరి వల్ల కాదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు ప్రజల కోసమే పార్టీలతో పొత్తు పెట్టకున్నామన్నారు. ఎన్నికల్లో మాత్రమే రాజకీయాలు మిగతా 2 లో ...

- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు
- 'ప్రజాగళం'కు పోటెత్తిన ప్రజలు

నారాయణస్వామి దేవస్థానంలో పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ది పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో నారాయణ స్వామికి పవిత్రమైన రోజు ఆదివారం నారాయణస్వామి దేవస్థానంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థానంలో కర్పూర హారతి అనంతరం గోపూజ అనంతరం నారాయణస్వామికి పొంగలి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, దేవస్థానం పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-మార్కాపురం : ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఆదివారం మధ్యాహ్నం మార్కాపురంకు చేరుకున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు హెలిప్యాడ్ వద్ద ఒంగోలు టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్, జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీలు బొకె అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

చంద్రబాబు సభ సక్సెస్ ఆనందోత్సహాల్లో పార్టీ కేడర్

విశాలాంధ్ర-మార్కాపురం : ఒంగోలు టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిల విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం సాయంత్రం చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభ భారీ సక్సెస్ కావడంతో ఆ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సభ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైనప్పటికీ మరోవైపు ఉష్ణోగ్రత తీవ్రస్థాయిలో ఉన్నప్పటికీ చంద్రబాబును చూసేందుకు వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీ స్థాయిలో సభాస్థలికి చేరుకోవడం జరిగింది. పార్టీ అధినేత చంద్రబాబు సుమారుగా 40 నిమిషాల పాటు అనర్గలంగా ప్రసంగించారు. ఆద్యంతం చంద్రబాబు ప్రసంగానికి హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ప్రజలు ఎక్కడికక్కడ నిలిచిపోవడం విశేషం. సాయిబాలాజీ స్కూల్ వద్ద హెలిప్యాడ్ నుండి బయలుదేరిన చంద్రబాబు సుమారు మూడు కిలోమీటర్ల మేరకు రోడ్డుకు ఇరువైపులా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ నేతను చేసేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా నిలబడటం విశేషం. చంద్రబాబు బహిరంగసభ సందర్భంగా డీఎస్పీ బాల సుందరరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సభ ప్రశాంతమైన వాతావరణంలో ముగి యడంతో పోలీసుశాఖ ఊపిరిపీల్చుకున్నారు.

గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఎద్దేవా చేశారు. తెలుగుదేశంపార్టీ అధికారం చేపట్టగానే రెండు నెలల వ్యవధిలో గేట్లు ఏర్పాటు చేసి సాగునీరు,త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతానన్నారు.వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరవేసి ఆగిపోయిన అర్ధంకి నియోజకవర్గ అభివృద్దిని మరలా పూర్వ వైభవం దిశగా కొనసాగిద్దామని తెలిపారు.కార్యక్రమంలో స్దానిక తెలుగుదేశంపార్టీ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాపుల రక్షకుడు క్రీస్తు

విశాలాంధ్ర-ముండ్లమూరు : లోకాన పాపులను రక్షించేందుకే జన్మించిన క్రీస్తు తనను తాను పాప పరిహార బలిగా శిలువపై అర్పించుకొని మూడవ రోజు తిరిగి పున రుత్థానమయ్యారని తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ పి డేవిడ్ హారిసన్ అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని ముండ్లమూరు, చిన్నఉల్లగల్లు, తమ్మలూరు, వేంపాడు, మారెళ్ళ, నాయుడుపాలెం, ఈదర, రమణారెడ్డి పాలెం, పసుపుగల్లు, సింగనపాలెం, పోలవరం గ్రామాలలో క్రైస్తవులు ఆదివారం ఘనంగా ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. ఆయా గ్రామాలలోని చర్చిలలో శనివారం అర్ధరాత్రి పునరుత్థాన ఘట్టాన్ని యువకులు కళ్ళకు కట్టినట్లు చూపించారు. ముండ్లమూరు ఇమ్మానియేల్ ప్రధాన మందిరం పాస్టర్ తాతపూడి ఏసుదాసు మాట్లాడుతూ పాప క్షమాపనలకు ప్రతీక ఏసుప్రభువుఅని అన్నారు. వేంపాడు న్యూ అపోస్టలిక్ చర్చి పాస్టర్ యువాంజెలిస్ట్ గండి బెంజిమెన్ మాట్లాడుతూ పాపుల రక్షకుడు క్రీస్తు అని అన్నారు. కవనెంట్ చర్చి పాస్టర్ తాతపూడి ఇమ్మానియేల్ (తెల్లయ్య) మాట్లాడుతూ యేసు చూపిన జాలి, దయ, క్షమాగుణం, ఆచరణీయ మన్నారు. పి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు 2017 సంవత్స రాల క్రితం సర్వ మానవాళి రక్షణార్ధం భాగంగా మరణించి మూడవదినం సమాధి గెలిచి సజీవుడిగా లేచాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు పి డేవిడ్, టి శాంత కుమార్, టి జెస్సి, ఎం దానియేలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన శని జగన్

(మొదటి పేజీ తరువాయి)

చేయాలన్నారు. ఐదేళ్లుగా దుష్ట పాలనను చూశామని అహంకారి విధ్వంసంతో అవినీతితో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారన్నారు. ఐదేళ్ళ ప్రజలపై పన్ను విదిస్తూ బాదుడే బాదుడుతో దోచుకున్నా రన్నారు. ఏడాదికి 9 సార్లు కరెంట్, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ, నిత్యావసర సరుకులు, పన్నులు పెరిగా యన్నారు. చెత్తపై కూడా పన్ను వేసిన నా రాజకీయ చరిత్రలో చూడలేదన్నారు. టీడీపీ పాలనలో పట్టిసీమ కట్టి సాగునీరు సకాలంలో అందించి పంటల సస్యశామలం చేశామన్నారు. నేడు జగన్ నాపై కక్షతో పట్టిసీమను నిలిపివేశామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నూతన గృహాలు కట్టిస్తామన్నారు. రాజకీయాలు శాశ్వితం కాదని మనం చేసే మంచి పనులే శాశ్వితం అన్నారు. నాడు హైద్రాబాద్‌ను అన్నీ రకాలుగా అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. రాష్ట్రంలో సంపదనను నాశనం చేసి జగన్ 13 లక్షల కోట్లు ప్రజల పేరు మీద తెచ్చారని తెలిపారు. ప్రజల పన్నుల రూపంలో చెల్లించే భారాన్ని మోపారన్నారు. ఎస్సీలకు నాటి టీడీపీ ప్రభుత్వంలో 27 పథకాలు అందిస్తే జగన్ ఆ పథకాలను తీసేశారన్నారు. నా ఎస్సీలంటూనే ఎస్సీలపై దాడులు చేస్తున్న వారిని జగన్ ప్రోత్సహిస్తున్నారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకం పెడితే జగన్ పథకాన్ని తీసేసి తన పేరు పెట్టుకున్నారన్నారు. అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తి పేరును తీసి వేయటం జగన్ దుష్ట ఆలోచనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో జే బ్రాండ్లు తీసుకువచ్చి ముందుబాబులను నిలువున దోచు కుంటూ నాసిరకం మందుతో ప్రాణాలతో చెలగాట మాడుతున్నారన్నారు. ఐదేళ్లల్లో ఒక్క డీఎస్సీ, ఒక్క జాబ్ క్యాలెండర్, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. సంపద సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థికంగా నిర్మించుకుందామన్నారు. ప్రతి నెల 1వ తేదీన రూ. 4 వేల ఫించన్ ఇచ్చే విధానం తీసుకువస్తానని తెలిపారు.

- బాపట్ల నియోజకవర్గంలో మురుగు నీరు, కలుషిత నీరు, దోమల ఉధృతి ఉందన్నారు.తాగునీటి సమస్య లేకుండా చూస్తానని తెలిపారు. రిజర్వాయర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అదేవిధంగా బాపట్లను టూరిజం హబ్‌గా చేస్తామని ఆక్వా, హార్టీకల్చర్‌కు ప్రోత్సహిస్తామన్నారు.

అన్నా క్యాంటీన్‌ను అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్‌ను అందుబాటులోకి తెస్తానన్నారు. బాపట్లలో అన్నా క్యాంటీన్‌ను ఎమ్మెల్యే అభ్యర్ధి వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో గత 508 రోజులుగా నడుపుతున్నందుకు వర్మను అభినందిస్తున్నానని తెలిపారు. బాపట్ల నియోజక వర్గంలో వేగేశన 31 గ్రామాలకు రూ.5కే 20 లీటర్ల తాగునీటి ఇంటికి అందిస్తున్నారని తెలిపారు. పాస్టర్లకు, ఇమామ్‌లకు, చర్చిలకు, మసీదులకు, ఆలయాలకు ఆర్ధిక సాయం అందించటం గొప్ప విషయం అన్నారు. నియోజకవర్గంలో సేవ చేయటమే వర్మ అభిమతమని వర్మకు అందరూ అండగా ఉండాలని రాబోవు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలన్నారు.

- బాపట్లలో వైసీపీ తరుపున పోటీ చేస్తున్న కోన ఇసుక మాఫియాతో 50 అడుగు మేర ఇసుకను ఊడ్చేశారన్నారు. భూములను తక్కువ ధరలకు కొని దబ్బులు దండుకున్న వ్యక్తి కోనా రఘుపతి అన్నారు. వెంచర్లు వేసే వ్యాపారస్తులు ఎకరాకు రూ. 10 లక్షలు వసూళ్లు చేశారన్నారు. మెడికల్ కళాశాలలో స్కామ్ చేశారని సూర్యలంక తీరంలో భూములపై కన్ను వేశారన్నారు. ఒరిగంటి రెడ్లను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదుకుంటానని హామీ ఇచ్చారు. జరగనున్న రోజుల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలకు నమ్మకం భరోసా కల్పించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తామన్నారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా తీసుకువెళ్లి అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు.

నియంత జగన్‌ను సాగనంపండి

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. జగన్ వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాలు రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందని దీంతో రాష్ట్ర ప్రతిష్ట దేశస్థాయిలో దిగజారిపోయిందని విమర్శించారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క నిరుద్యోగికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోగా ఎన్నో ఉద్యోగాలను ఇంటికి పంపిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్రానికి ఆదాయాలను సమకూర్చి మరోవైపు ఏపీ పేదలకు ఉపాధి కల్పించే పారిశ్రామిక రంగం ముఖ్యమంత్రి జగన్ నియంతృత్వ విధానాల ఫలితంగా సంక్షోభంలోకి కూరుకుపోయాయని ఫలితంగా మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆయా పరిశ్రమల్లో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్లనే జగన్ అధికారంలో ఉంటే పరిశ్రమలు పారిపోతాయని అదే నేను ఉంటే పరిశ్రమలు రాష్ట్రానికి పరిగెత్తుకుంటూ వస్తాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నానని పార్టీలకు, వర్గాలకు రహితంగా అన్ని వర్గాల ప్రజలు భారీ ఎత్తున స్వచ్ఛందంగా టీడీపీ బహిరంగ సభలకు తరలివస్తున్నారని అన్నారు. దీంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం లాంచనమేనని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళా మణులకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని అలాగే వృద్ధ మహిళలకు నెలకు రూ.4 వేల పింఛన్ అందజేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అవినీతి, బంధుప్రీతి, రాక్షస పాలన కొనసాగుతుందని విమర్శించారు. ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, మద్యం విచ్చలవిడిగా రాజ్యమేలుతుందని దీన్ని పెంచి పోషిస్తున్నది వైసీపీ నాయకులు, ప్రభుత్వమేనని తీవ్రంగా విమర్శించారు. కల్తీమద్యం తాగి రాష్ట్రంలో వేలాది మంది మృత్యువాతకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం గతంలో టీడీపీ ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించిందని అన్నారు. విజయయాత్ర అలాగే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనని అన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అందువల్ల బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తున్నామని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. తాను అధికారంలోకి రాగానే పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే అందజేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పశ్చిమ ప్రాంతంలోని అన్ని నియోకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు. ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని, కావున ఈ ఎన్నికల్లో తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సభలో జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

యేసు మార్గం శాంతియుతం

విశాలాంధ్ర-పర్చూరు: యేసు మార్గం శాంతియుతం అని దైవసేవకులు పూరిమిట్ల దేవిడ్‌రాజు తెలిపారు. స్థానిక యేసు ప్రేమ మినిస్ట్రీస్ క్రీస్తు నిలయంలో ఆదివారం ఈస్టర్ పండుగ ప్రార్ధనలు జరిగాయి. పాస్టర్ దేవిడ్‌రాజు ప్రసంగిస్తూ యేసు జీవితం మార్గదర్శకమని, ఆయన చూపిన మార్గంలో నడుసుకోవాలని ప్రేమపూర్వకంగా తెలిపారు. శాంతియుత సమాజం కోసం, సన్మార్గ జీవితాన్ని మానవజాతికి తెలియచేయటం కోసం తన రక్తాన్ని చిందించిన యేసును ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు జీవించాలని సూచించారు. అంతర్జాతీయ దైవసేవకులు పూరిమిట్ల జాన్‌బాబు వాక్యోపదేశం చేస్తూ మానవాళి పాపపరిహారం కొరకు బలిగా శిలువపై అర్పించుకొని తిరిగి మూడవ రోజు పునరుత్థానుడయ్యాడని తెలిపారు. క్రీస్తు గేయాలని ఆలపించారు. తాళ్ళూరి శేషగిరిరావు, బిరుదు నాగేశ్వరరావు, పూరిమిట్ల అనిల్, మహిళలు, చిన్నారులు ప్రార్ధన పరిచర్యలో పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-పర్చూరు: నూతలపాడు ఆశ్రయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దగ్గుబాడు గ్రామానికి చెందిన కాకి శ్యాంసన్, సునంద కుమార్తె ఉపాధ్యాయిని స్వర్ణలత ఈస్టర్ పండగను పునస్కరించుకొని ఆదివారం నూతన దుస్తులను, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మీ, సాయి, దాతలు స్వర్ణలత, రత్నం ఉన్నారు.

పాపుల రక్షకుడు క్రీస్తు

విశాలాంధ్ర-పర్చూరు: మానవాళి రక్షకుడు క్రీస్తు అని వైసీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. స్థానిక అంబేద్కర్ నగర్‌లోని క్రీస్తు కృపానిలయంలో ఈస్టర్ పండుగ సందర్భంగా జరిగిన ప్రార్ధనలో ఆదివారం బాలాజీ ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. పాస్టర్ బర్నబాస్, క్రైస్తవ సోదరులు, వైసీపీ నాయకులు కోటా హరిప్రసాద్, కోటా శ్రీనివాసరావు, జంగా అనిల్, షేక్ కాలేషావలి, గాజుల రమేష్ ఉన్నారు.

మోడల్ స్కూల్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో 2024 -2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరవ తరగతిలో, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరుటకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కే పూర్ణ చందరరావు ఆదివారం తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరుటకు విద్యార్థులు తమ దరఖాస్తులను 31-3-2024 నుండి 22-5-2024 వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాల న్నారు. ఓసి, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు ఫీజు200, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఫీజు150 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. అలాగే 6వ తరగతిలో చేరుటకు దరఖాస్తు గడువును 6-4-2024 తేదీ వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కే పూర్ణ చందరరావు కోరారు.

ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా

ప్రజాగళంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ



విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. వేగేశన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, నిశ్వార్థమైన సేవ అందించడమని స్వచ్ఛమైన రాజకీయం అన్నారు. చంద్రబాబునాయుడు నాకు అవకాశం ఇచ్చి ప్రజా సేవ చేసేందుకు ప్రోత్సహించారన్నారు. పసుపు రంగు శుభానికి చిహ్నమని ఈ సారి బాపట్ల గడ్డపై పసుపు జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాలకతీతంగా, కులమత వర్గ భేదాలు లేకుండా పదేళ్ల పాటు ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకున్నట్లు తెలిపారు. నిబద్ధత, క్రమ శిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, క్రమ శిక్షణ గల నాయకుడు చంద్రబాబు అని ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మారాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అని స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాల మేరకు తెలుగు దేశం పార్టీ రాష్ట్రంలో ఎంతో అభివృద్ధికి కారణమైందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించడమే టీడీపీ, జనసేన,బీజేపీ పార్టీల ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం చంద్రబాబుకు వేగేశన కిరీటం పెట్టి సత్కరించించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి తన్నేటి కృష్ణప్రసాద్, సలగల రాజశేఖర్‌బాబు, తానికొండ దయాబాబు, జనసేన సమన్వయకర్త నామన శ్రీమన్నారాయణ, మానం విజేత, కావూరి శ్రీనివాసరెడ్డి, తాతా జయప్రకాష్‌నారాయణ, మందపాటి ఆంద్రేయ, ఆడె వంశీ, ఐనంపూడి షాలెంరాజు, సలగల సురేష్,ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి తదితరులున్నారు.

సిద్దవరం కొండపై సూర్యోదయ ఆరాధన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఈస్టర్ పర్వదినం సందర్భంగా పొదిలి సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపర్లు టి జాన్ విక్టర్ సహాయ సంకాపరి జి సురేష్ కుమార్ సంఘ అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో సంఘస్తులు ఆదివారం మండలంలోని సిద్దవరం కొండపై ఈస్టర్ సూర్యోదయ ఆరాధన గంభీరంగా నిర్వహించారు. ప్రాతకాలమున సంఘస్తులు పలు వాహనాల్లో కొండపైకి చేరుకొని ఈ ప్రత్యేక ఆరాధనలో నిర్వహించారు. సంఘ సహాయకాపరి జి సురేష్ కుమార్ మాట్లాడుతూ సమస్త మానవుల పాప పరిహారార్థమై లేఖనములు నెరవేరునట్లుగా ఏసుప్రభు శిలువ వేయబడి మరణించి మూడో రోజున పునరుద్ధానుడై లేచినందున క్రైస్తవులు ఈ ఈస్టర్ పర్వదినాన్ని ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. ప్రభు సెలవిచ్చింది రీతిగా చూసి నమ్మిన వారి కంటే చూడక నమ్మినవారు ధన్యులు అన్నారు. పునరుద్దానుడైన యేసును నమ్ముకొని ఆత్మతోను సత్యంతోను ఆరాధించి నిత్యజీవం పొందుకొనుటకు ఆయన యందు విశ్వాసము ఉంచాలని క్రీస్తు పునరుద్దాన సందేశాన్ని వివరించారు. ప్రత్యేక గీతాలను ఆలపించారు. పాస్టర్ టి జాన్ విక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జీ వసంత కుమార్, సెక్రెటరీ పి రవి ట్రెజరర్ శ్యామ్ కిరణ్ సిద్దవరం పాస్టర్ ఆర్ రాజారావు కమిటీ పెద్దలు ఐజక్ న్యూటన్ సంఘస్తులు యవనస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మైలవరంలో ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం మైలవరం గ్రామంలో ఈస్టర్ పర్వదినం సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మేరుగు నాగార్జున, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటికి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలు పరిధిలోని 39వ డివిజన్ మర్రి చెట్ల కాలనీ నందు సార్వత్రిక ఎన్నికలలో భాగముగా శంభరావు బాబు సూపర్ సిక్స్ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బియన్ విజయ్ కుమార్ ఇంటింటికి తిరిగి మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలోని సంక్షేమ అభివృద్ధి పథకాలపై వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించుకోవాలని అన్నారు. రాష్ట్ర టీడీపీ సెక్రెటరీ అడకా స్వాములు టిడిపి మహిళలు అరికట్ల సుమతి, లత పద్మ, కరణం లక్ష్మి, సుధా రాణి మాధవి, టిడిపి నాయకులు నల్లూరి ప్రవీణ్, బోడపాటి రాంబాబు, శ్రీనివాసరావు, పి నాగేశ్వరరావు యం వెంకట్రావు, శంకర్,అబ్దుల్లా పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రజా గళం సభకు తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కనకనమిట్ల : మార్కాపురం గడియారం స్తంభం సెంటర్లో ఆదివారం టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాబలం సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. లారీలు కార్లు ఆటోలు మినీ ఆటోలు సుమారు 200 వాహనాల్లో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు ఏఎంసీ మాజీ చైర్మన్ సప్పిడి రామలింగయ్య తెలుగు యువత నాయకులు పెరిక సుకుదేవ్ జవాజి భాషపతి నాయుదు కొనకలుమిట్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ముక్కాల శ్రీనివాసులు రెడ్డి ముప్వ కాటమరాజు ముక్కాల నరసింహారెడ్డి దేవిడ్ వివిధ గ్రామాల నుంచి టిడిపి నాయకులు తరలి వెళ్లారు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.ఎ.నెం.170/2023 ఇన్

ఇ.పి.నెం.34/2019 ఇన్ ఓ.ఎస్.నెం.15/2018

మేడం కోటిరెడ్డి - పిటీషనర్/3వ పార్టీ/క్లైమెంట్

Vs.

1. పిచ్చాల రామిరెడ్డి (డి.హెచ్.ఆర్)
2. దుగ్గిరెడ్డి రమణారెడ్డి (జె.డి.ఆర్.)

- రెస్పాండెంట్లు

టు

జెడిఆర్/2వ రెస్పాండెంటు : దుగ్గిరెడ్డి రమణారెడ్డి, తండ్రి మాలకొండారెడ్డి, ఆర్/ఓ. లంకోజనపల్లి రోడ్డు, దరిశి టౌన్ & మండలం, ప్రకాశంజిల్లా.

పై నెంబర్ క్లయిమ్ పిటీషన్‌ని పిటీషనర్ పై కోర్టులో దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం 11-04-2024 తేదీకి వాయిదా వేయబడినది. కావున మీరు స్వయంగాగానీ న్యాయవాది ద్వారాగానీ పై తేదీన ఉదయం 10.30గం॥లకు పై కోర్టు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించుబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 11-4-2024

వి. దుర్గారావు,
పిటీషనర్ తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశంజిల్లా

టీడీపీలోకి సూర్యప్రకాష్ రెడ్డి



విశాలాంధ్ర-మార్కాపురం : వైసిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి ఆదివారం సాయంత్రం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్

విశాలాంధ్ర - బాపట్ల : నియోజకవర్గంలో ప్రజలు ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈస్టర్‌ను పురస్కరించుకుని నియోజకవర్గంలో సమాధుల తోటలో క్రైస్తవ సోదరులు వారి పితరుల సమాధులను అందంగా ఆకర్షణీయంగా పూలతో అలంకరించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈస్టర్ పండుగకు ముందు 40 రోజుల పాటు క్రైస్తవులు ఉపవాసం ఆచరించడం వందలాది ఏళ్లుగా ఆచారంగా వస్తోంది. మానవాళి కోసం శిలువలో ప్రాణత్యాగం చేసిన యేసుక్రీస్తు చనిపోయిన మూడో రోజు సమాధి నుండి సజీవంగా తిరిగిలేచాదని బైబిల్ చెపుతోందని,క్రీస్తు పుట్టిన రోజయిన క్రిస్మస్ తరువాత అంతటి ప్రాముఖ్యత ఈస్టర్ పండుగకు ఉందని దైవసేవకులు తెలిపారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకుని దేశంలోని అన్ని చర్చీలను అందంగా తీర్చిదిద్దారు. అనంతరం చర్చిల్లో జరిగిన ప్రార్ధనల్లో దైవసేవలకు వాక్యోపదేశం చేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

ఆదరించండి..అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో తనను ఆదరించి గెలిపిస్తే చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెడతానని నియోజకవర్గ తెదేపా, భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. పార్టీ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు, జనసేన నాయకులు,తెలగ,బలిజ, కాపు సామాజికవర్గాల నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు.మండలం లోని మేజర్ పంచాయితీ అయిన ఈపురుపాలెంలో చేనేత సామాజికవర్గం వారితో,ఐటీఐ కాలనీ ప్రజలతో సమావేశాలు నిర్వహించారు.వారు కొండయ్యకు మద్దతు తెలిపారు. అనంతరం బాపట్లలో తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న ప్రజాగళం బహిరంగ సభకు అధిక సంఖ్యలో భాజపా,జనసేన,తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులతో కలిసి బాపట్ల తరలివెళ్లారు.

ఈస్టర్ వేడుకల్లో వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని ఈపురుపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో వివిధ సామాజికవర్గాల వారితో జరిగిన ఆత్మీయ సమావేశాలలో నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కరణం వెంకటేష్ పాల్గొన్నారు.తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెడతానన్నారు.సిండికేట్ వీవర్స్ కాలనీలో పద్మశాలి సామాజిక వర్గం వారితో,సావరపాలెంలో యాదవ సామాజికవర్గం వారితోనూ, తనను కలిసిన దివ్యాంగులతోనూ సమావేశాలు నిర్వహించి రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సామాజిక వర్గం వారితో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు ఆకర్షితులైన పిట్టువారిపాలెం గ్రామ యువకులు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ నాయకుడు నల్లగొర్ల వెంకట రామరాజు యాదవ్,చీరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రాకుల శ్రీనివాసరావు యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్రెద్దుల సురేష్,బాపట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ నాయకుడు కే.వి ప్రసాదుల సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం బూత్ కమిటి సభ్యులను నియమించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుని కలిసిన కడియాల

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మార్కాపురంలో దర్శి అభ్యర్థి కడియాల లక్ష్మి కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

కరణం వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల : క్రీస్తు బోధనలు అనుసరణీయమని, ఆయన జీవితం మానవాళికి సందేశమని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. ఆదివారం ఈస్టర్ పర్వదినం పురస్కరించుకొని కరణం వెంకటేష్ సెయింట్ మార్క్స్ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. కరణం వెంకటేష్ మాట్లాడుతూ భూమి మీద ముప్పై మూడు సంవత్సరాలు ఉన్నప్పటికీ ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహనీయుడు జీసస్ క్రైస్ట్ అని అన్నారు.ఆయన మరణించి షుమారు రెండు వేల సంవత్సరాలు దాటినప్పటికి ఆయన బోధనలు ప్రతి మానవుడు అనుసరించే ప్రేమ,కరుణ దయ గుణాలతో నిండివున్నాయన్నారు.నేను సైతం క్రీస్తు బోధనలు అనుసరిస్తానని క్రైస్తవ సోదరులు తనను అన్నవలే,తమ్ముడు వలే ఆదరించాలని కోరారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఎంతో కీలకమని ప్రతి ఒక్కరు తమకు జరిగిన మంచిని, గుర్తెరిగి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని కోరారు.గతంలో నియోజకవర్గ పరిస్థితులు,ప్రస్తుత పరిస్థితులు ప్రతి ఓటరు గమనించాలని శాంతియుత వాతావరణంలో ప్రస్తుతం చీరాల ఉందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. క్రైస్తవ సోదరి సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్ లూథరన్ చర్చ్ చైర్మన్ డేటా అశోక్ కుమార్, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,మల్లెల లలితరాజశేఖర్,యాతం మేరీబాబు,వాసిమల్ల బ్రదర్స్,గొర్రెముచ్చు సోనీ,పిడతల అభిషేక్, మచ్చా సువార్త,గరికపాటి సుధీర్,డేటా అశోక్,యాతం క్రాంతి,రవి,చర్చ్ ఫాదర్స్, చర్చ్ కమిటీ సభ్యులు,నాయకులు,క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి వివరిస్తూ ప్రచారం

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని మల్లంపేట 29వ వార్డు క్రిస్టియన్ కాలనీలో వైసీపీ నాయకులు కాలూరి అజయ్ రమణ, గుమ్మా ఆదినారాయణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఆదివారం చేపట్టారు. వైసీపీ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి ఇంటింటికి తిరిగి ఓటర్లకు వివరించారు. ఇలాంటి స్వచ్ఛమైన పాలన మరలా కావాలంటే రానున్న ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాను గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకులు కాలూరి అజయ్ రమణ, గుమ్మా ఆదినారాయణ, డి.ఇస్మాయేల్, వై.బాలక్రిష్ణ, బత్తుల శ్రీను, ముడమంచు చిన్న ముసలయ్య, కోట్ల ఫిలిప్, స్వామిదాసు, యోబు, తిమోతి, యలమంద, ప్రభుదాసు, భాస్కర్, పోలయ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ముత్తుముల సమక్షంలో టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ శాశ్వత ధర్మకర్త బొంతల లక్ష్మణ స్వామిగుప్తా, ఆర్యవైశ్య సెక్రటరీ గర్రె రంగయ్య, షేగు గంగాధర్, మాజీ సెక్రటరీ చాటకొండు సత్యనారాయణ, 7వ వార్డు మెంబర్ శివ తదితరులు ఆదివారం వైసీపీని వీడి టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్య సోదరులంతా అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ బేస్తవారిపేట మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహనరెడ్డి, మాజీ అధ్యక్షుడు పూనూరు భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సైదులు, నాయకులు సుబ్బరత్నం, మట్టా రమేష్, పూనూరు జగన్ మోహన్ రెడ్డి, డి. ఆదాము, బీసు అరుణ్, నరసింహ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలకు రెండు బీరువాలు

విశాలాంధ్ర-పామూరు : దాతల సాయం అభినందనీయమని ప్రభుత్వ వైద్యాధికారిణి గద్దె హేమ సుధా అన్నారు. ఆదివారం మానవత్వ సంస్థ ఆధ్వర్యంలో పాబోలు శివ రెండు బీరువా లను బహుకరించారు. ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు దాతల సాయం అవసరం అని దాతలను అభినందించారు. మానవత సంస్థ అధ్యక్షులు పోలక తిరుపతిరెడ్డి, కన్వీనర్ వెండి దండి వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులు దర్శి మస్తాన్‌రావు, డైరెక్టర్ పెదపాటి మాల్యాద్రి, కోడూరు ప్రభాకరరావు, మరియు మానవత సంస్థ సభ్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జవహర్ నవోదయ పాఠశాలకు తొమ్మిది మంది విద్యార్థుల ఎంపిక

శ్రీ సాయి నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : దేశవ్యాప్తంగా జరిగిన జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షల్లో మార్కాపురం పట్టణంలోని శ్రీ సాయి నవోదయ కోచింగ్ సెంటర్ నుండి 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు నిర్వాహకులు పి.లక్ష్మీదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఆదివారం వెలువడిన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నుండి చదివిన విద్యార్థులు 9 మంది సీట్లు పొందడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ ఏడాది జనవరి 20వ తేదీన రాసిన పరీక్ష ఫలితాలు నేడు విడుదల అయ్యాయని అన్నారు. కలుజువ్వలపాడు నవోదయ విద్యాలయం -2 నందు పశ్చిమ ప్రకాశం జిల్లాలోని 27 మండలాల నుండి 80 సీట్లు కేటాయిస్తారని అందులో 9 సీట్లు తమ కోచింగ్ సెంటర్ నుండి విద్యార్థులు అర్హత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది శ్రీ సాయి నవోదయ కోచింగ్ సెంటర్ నుండి అత్యధికంగా విద్యార్థులు నవోదయ విద్యాలయం సీట్లలో అధిక భాగం అర్హత సాధిస్తుంటారని లక్ష్మీదేవి తెలిపారు. ఈ కృషికి తమ కోచింగ్ సెంటర్‌లో పనిచేస్తున్న అధ్యాపకులకు, సీట్లు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అర్హత సాధించిన మా విద్యార్థుల పేర్లు, హాల్ టికెట్ నెంబర్ వరుసగా 1. పి.రేవంత్ కుమార్ (హాల్ టికెట్ నెంబర్ -1104619), ఆర్.వి.ఎస్. యువతేజ (హాల్ టికెట్ నెంబర్-1105206), ఎం.భావేశ్ (హాల్ టికెట్ నెంబర్-1104565), జి.జాయిస్ మెర్లిన్ (హాల్ టికెట్ నెంబర్-1104523), జి.నాగ సాహిత్య (హాల్ టికెట్ నెంబర్-1107150), ఎం.భరత్ (హాల్ టికెట్ నెంబర్-1100620), టి.సూర్య ప్రకాష్ (హాల్ టికెట్ నెంబర్-1106815), జి.సాత్విక్ (హాల్ టికెట్ నెంబర్ - 111620), జి.యోహాన్ మయూర్ (హాల్ టికెట్ నెంబర్ -1108058)లు అర్హత సాధించారు.

విశాలాంధ్ర

విప్లవోద్యమానికి బలమైన పునాదులు వేసిన భగత్ సింగ్

నాస్తిక సమాజం నాయకులు అంబటి నాగయ్య

విశాలాంధ్ర – ఒంగోలు : నాస్తిక సమాజం ఆధ్వర్యంలో ఒంగోలులోని సిపిఐ కార్యాలయం లో ఆదివారం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాల ర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93 వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు నాస్తిక సమాజం నాయకులు లతీఫ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా "విప్లవకారునిగా నాస్తికునిగా భగత్ సింగ్" అనే అంశంపై అంబటి నాగయ్య మాట్లాడుతూ, స్వాతంత్రం కోసం పోరాడిన కుటుంబం నుంచి వచ్చిన భగత్ సింగ్ గద్దర్ వీరుల స్ఫూర్తితో చిన్న వయస్సు లోనే అనేక పుస్తకాల అధ్యయనం చేసి మతాల ముసుగులో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా నాస్తికునిగా మారాడని తెలిపారు, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు లాలా లజపతిరాయ్ మరణానికి కారనమైన జన రల్ సాండర్స్‌ను కాల్చి చంపడం ద్వారా దేశ స్వాతంత్ర్యోద్యమంలో భాగ స్వామ్య మయ్యాడు అన్నారు. జైలు జీవితం గడు పుతూ సామ్యవాద సిద్ధాంతాన్ని, ప్రపంచ రాజకీయాలను అధ్యయనం చేయడం ద్వారా భారతదేశంలో విప్లవోద్యమాన్ని ఏవిధంగా నిర్మించాలి, సామ్రాజ్యవాదాన్ని ఏవిధంగా ఎదిరించాలో తెలిపాడు అని చెప్పారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా, జాతీయ వాదులకు కనువిప్పు కల్పించాలనే ఉద్దేశ్యంతో జాతీయ పార్ల మెంట్‌లో తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బాంబుదాడి చేశారని తెలిపారు. తద్వారా విప్లవో ద్యమానికి ఈ దేశంలో బలమైన పునాదులు వేశారని తెలిపారు. విప్లవం వర్ధిల్లాలి అని నినదిస్తూ నమ్ముకున్న ఆశయం కోసం చిన్న వయస్సు లోనే ఉరి శిక్ష పాలయ్యాడని తెలిపారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో మోడీ, ఆర్.ఎస్.ఎస్, బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరే కంగా ఉద్యమించటమే మనం ఆయ నకు ఇచ్చే నివాళి అని తెలిపారు. తర్క శాస్త్రం విజ్ఞాన శాస్త్రం అనే అంశంపై డా.కె. జయకు మార్ మాట్లాడుతూ ఆనాడు భగత్‌సింగ్ సమాజ పరిణామక్రమాన్ని అర్థం చేసుకొని అభివృద్ధి నిరోధక అం శాలను ప్రశ్నిస్తూ, సమాజ పురో గమనానికి కృషి చేశారని అన్నారు. వీరిస్ఫూర్తితో నేడు దేశంలో ప్రమాదకరంగా వున్న మనువాద ఫాసిస్టు పాలనను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాస్తిక సమా జం నాయకులు బి.సుధాకర్, సత్యనారాయణ, నరశింహారావు, ఒపిడిఆర్. రాష్ట్ర అధ్యక్షుడు సుధాకరరావు, ప్రజా కళామండలి నాయకులు బుద్దకోటి, కె.ఎస్.పి. ఎస్. నాయకులు వెంకట్రావు, జార్జీ, ప్రజా కళాకారులు సారయ్య, రైతు కూలీ సంఘం నాయకులు లలిత కుమారి, విప్లవ రైతు సంఘం నాయకులు భీమవరపు సుబ్బారావు, జన సాహితి నాయకులు జి.వి. క్రిష్ణయ్య, విజయ సారధి, పి. సుబ్బారావు పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డితోనే గిద్దలూరు అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర– గిద్దలూరు : టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా గిద్దలూరు పట్టణంలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 3వ రోజు ముత్తుముల సతీమణి పుష్పలీల పట్టణంలోని రాచర్ల రోడ్డులోని వెంకటేశ్వర కాలనీలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించి కర పత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్‌రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని, గతంలో శాసనసభ్యునిగా ఉన్న సమయంలో గిద్దలూరు పట్టణంలో ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. గిద్దలూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే స్థానిక నాయకుడైన అశోక్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు శ్రీకృష్ణా యాదవ ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర – పెద్దదోర్నాల : యర్రగొండపాలెంలోని వైష్ణవి గార్డెన్‌లో ఏప్రిల్ రెండో తారీకున ఉదయం 10:30 గంటలకు శ్రీకృష్ణా యాదవ ఆత్మీయ సమ్మేళనం వైస్సార్‌పీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ యాదవ నిర్వహించబడునని దోర్నాల బీసీ సంఘం నాయకుడు గుమ్మా పద్మజా యల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేయుచున్న ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎర్రగొండ పాలెం వైస్సార్‌పీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని దోర్నాల మండలంలోని 16 పంచాయతీల యాదవ సోదరి, సోదరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పామూరులో కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర – పామూరు : కనిగిరి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపే లక్ష్యంగా మండలంలో వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం టీడీపీ యువ నాయకులు, వ్యాపార వేత్త యారవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 8 కుటుంబాలు వైసీపీని నుంచి టీడీపీలోకి చేరారు. కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. చేరిన వారిలో ఎంపీటీసీ షేక్ నాసర్ బీ, 16వ వార్డు సభ్యు లు షేక్ నాయబ్ రసూల్, 17వ వార్డు సభ్యులు పఠాన్ రఫీ, 13వ వార్డు సభ్యులు సబీనా, 3వ సచివాలయ వలంటీర్ సుభానితో పాటు ఖదీర్, జిలాని, మీరావలి, రసూల్‌కు ఉగ్ర నసింహారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గెలుపు కోసం పార్టీతరుపున పాటుపడాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ముబీన మౌలాలి, పత్తూ మస్తాన్, అర్అర్‌రఫీ ఉన్నారు.

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ

విశాలాంధ్ర – చీరాల రూరల్ : శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలని చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ అన్నారు. పోలీసు సిబ్బంది, పారా మిలిటరీ బలగాలతో కలిసి మండలంలోని పిట్టువారిపాలెం, గవినివారిపాలెం, దేవినూతల గ్రామాలలో ఆదివారం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం.వి శివకుమార్, పోలీసు సిబ్బంది,పారా మిలిటరీ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

పేదలను చట్టసభలకు పంపిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే

విశాలాంధ్ర – కనిగిరి : పేదలను, బడుగు బలహీన వర్గాల సామాన్యులను చట్టసభలకు పంపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్‌గఫూర్ అన్నారు. సింగనమల వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థి వీరాంజనేయులు, మడకశిరలో వైఎం ఆర్సిపి అభ్యర్థి ఉపాధి కూలీ ఈర లక్కప్పను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థులుగా ప్రక టించడం హర్షించే విషయం అన్నారు. ఆదివారం వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయంలో టిప్పర్ డ్రైవర్ వీరాం జనేయులు ఉపాధి కూలీ లక్కప్పలను ఉద్దేశించి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పీడీసీసీ బ్యాంక్ చైర్మెన్ ప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతు లూరి ప్రకాశం, ఏపీ వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు పెరుగు మురళీకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు బీసీ ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అంటే చులకన భావమని అందుకే ఎంఏ బీఈడీ చదువుకొని పొట్టకూటి కోసం టిప్పర్ డ్రైవర్ గా పనిచేసే వీరాంజనేయులు, ఉపాధి కూలీ అయినా లక్కప్పను వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించడంపై అవహేళన చేశారన్నారు. చంద్ర బాబు నాయుడు ధనవంతులని చట్టసభలకు పంపాలని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్ర బాబు నాయుడుకు ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. వైసీపీ నాయకులందరూ ఐకమత్యంగా ఉండి తెలుగుదేశం పార్టీ చేస్తున్న దురాగాతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కనిగిరిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించుకోవాలని నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్సీఎస్ గోవర్ధన్ రెడ్డి, సురసాని మోహన్ రెడ్డి, కౌన్సిలర్ దేవకి రాజీవ్, ఏఎంసి డైరెక్టర్ షేక్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర – ఒంగోలు : ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు టీడీపీ నాయకులు నుసం చెన్నయ్య ఆధ్వర్యంలో ఒంగోలు నగరానికి చెందిన వైసీపీ నాయకులు చందూరి ఏడుకొండలు,పోతూలూరి శ్రీను, మీరిగ నాగేంద్రం, సందూరి ఏడుకొండలు, మలశం నాగరాజు,పోతూలూరి బ్రహ్మయ్య మరియు కొత్తపట్నం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మద్దిల శ్రీనివాసులరెడ్డి, కాముట్ల సుబ్బారెడ్డి, పురిని నాంచారుల రెడ్డి, మద్దిల బాలకోటిరెడ్డి,రాగాల రవీంద్ర రెడ్డిలను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మరియు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు అనుచరులు సుమారుగా 120 మందికీ జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలకడం జరిగినది.ఈ కార్యక్రమంలో ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, సింగిరి శ్రీను,డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు తిరుపతిరావు మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని సీతారాంపురం ఎస్సీ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంద్రా తిరుపతిరావు ఆదివారం గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. వెంటనే విషయం తెలుసుకున్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని తిరుపతిరావు పార్థి వదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, రామిరెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, వెంకట సుబ్బ య్య, సీతారాంపురం నాయకులు విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటే శ్వర రెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, కనకరాజు, షేక్ జిలాని, హబ్బులు, బుల్ రెడ్డి, రగద్దులరెడ్డి, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర - బాపట్ల : రోటరీ క్లబ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో విజయలక్ష్మీపురం రోటరీ కళ్యాణ మండపంలో గుండె వైద్యశిబిరాన్ని ఆదివారం ఉచితంగా నిర్వహించారు. రోటరీ అధ్యక్షులు డాక్టర్ ఆర్.వీర రాఘవయ్య మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో అందించు వైద్య సేవలు ఆయాసం, గుండె దడ, గుండెనొప్పి, గుండె బరువుగా ఉండటం, తల తిరగటం, ఎడమచేయి లాగడం, షుగర్ వల్ల వచ్చే గుండె జబ్బులకు ఈసీజీ, ఈ.సి.హెచ్.ఓ పరీక్షలు ఉచితంగా నిర్వహిం చారు.ఈ శిబిరంలో సుమారు 100 మందికి వైద్య అందించామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్, డాక్టర్ సాయి రోటరీ క్లబ్ సభ్యులు మెడికల్ క్యాంపు చైర్మన్ తాళ్లూరి మల్లికార్జునరావు, కోశాధికారి శ్రీనివాసరావు, కార్య దర్శి ఉపేంద్ర గుప్త, సుధీర్‌కుమార్, రామసుబ్బారావు, ఏలూరి హరిబాబు, జాగర్లమూడి లక్ష్మి, ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

సచివాలయాల్లోనే పించన్ల పంపిణీ

విశాలాంధ్ర - కనిగిరి : పింఛన్ల పంపిణీ పై కొనసాగుతున్న సందిగ్ధతకు తెరపడింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఇంటింటికి పింఛన్ల పంపిణీ వలంటీర్లు చేయరని ఇకనుంచి గ్రామ వార్డు సచివాలయాల్లోనే లబ్ధిదారులు పింఛన్లు తీసుకోవాలని ఆదివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉత్తర్వు లు జారీ చేసింది. దీని ప్రకారం జిల్లాలోని వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహి ళలు, దివ్యాంగులు పింఛన్లు పొందే లబ్ధిదారులు ఈనెల మూడో తేదీ నుంచి నేరుగా వార్డు, గ్రామ సచివాలయాలకు వెళ్లి పింఛన్ తీసుకోవచ్చు. ఎన్నికల కోడ్ కారణంగా వలంటీర్లు నగదుకు సంబంధించినవి పంపిణీ చేయకూడదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నియమాలు ముగిసే వరకు వలంటీర్ల దగ్గర ఉన్న మొబైల్స్, టాబ్లు ఇతర వస్తువులు జిల్లా ఎన్నికల అధికారి వద్ద డిపాజిట్ చేయాలని స్పష్టం చేసింది. వలంటీర్లు ఎన్నికల కోడ్‌ను పాటించాలని సూచించింది.

ప్రసాద్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల : స్థానిక అన్నవరపువారి ఉన్నత పాఠశాలలో 35 సంవత్సరములు విధి నిర్వహణ చేసి శనివారం పదవీ విరమణ చేసిన ఎస్‌వీఆర్ఎస్ ప్రసాద్‌ను అన్నవరపు విద్యార్థిసంఘం, పాఠశాల సిబ్బంది ఆదివారం ఆయనను ఘనంగా సత్కరించారు. కమిటీకార్యదర్శి, కరస్పాం డెంట్, ఉపాధ్యక్షులు బొమ్మిశెట్టి హరినాథ మురళి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది, పాఠశాల పాలకవర్గం, ఉన్నతాధికారులు, తోటి ఉపాధ్యాయుల మన్ననలు పొందారని ప్రసాద్‌ని కొనియాడారు. ఈ కార్య క్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు వై.వి నరసింహారావు, కొంపల్లి గంగా ధర్‌రావు, దీక్షితులు, యడ్ల.సత్యవతి, పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉగ్ర' గెలుపు కనిగిరి అభివృద్ధికి మలుపు

బీసీ నాయకులు

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి అభివృద్ధిని కాంక్షించే మాజీ ఎమ్మెల్యే కనిగిరి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికే బీసీల మద్దతు అని బీసీ సంఘాల నాయకులు తెలిపారు. ఆదివారం బీసీ సంఘాల ఆత్మీయ సమావేశం కనిగిరి పట్టణంలో జరిగింది. బీసీ నాయకులు మాట్లాడుతూ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గతంలో ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి చేసిన పనులు నిదర్శనమని, అలాగే ప్రస్తుత ఎన్నికల్లో విజయం సాధిస్తే చేయబోయే అభివృద్ధి పనులకి ప్రణాళికలను సిద్ధం చేసుకుని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎదురు చూస్తున్న ఆయనకు అండగా ఐక్యంగా నిలబడి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడని గొప్ప నాయకుడి వెంట నడిచేందుకు బీసీలంతా సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కనిగిరి అభివృద్ధికి మలుపు అని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా నిమ్జ్ పరిశ్రమలను తీసుకువస్తారని ఫలితంగా వలసలు నివారించబడతాయన్నారు. ట్రిబుల్ ఐటీ, సమ్మర్ స్టోరేజ్, నడికుడి కాళహస్తి ఒంటి పనులు చేస్తారన్నారు.బీసీలకు అండ తెలుగుదేశం పార్టీ జెండా అని బీసీలకి పెద్దపీట వేసి ఆదరిస్తారని అభ్యున్నతికి పాటుపడతారని పేర్కొన్నారు. బీసీ సంఘాలలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇచ్చే నాయకుడు ఉగ్ర అని తెలిపారు. 40 రోజులు కష్టపడి ప్రతి ఒక్క బీసీ తెలుగుదేశం పార్టీ విజయానికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తొగట సంఘం నాయకులు పల్లా మాలకొండయ్య, షేక్ బారాయ్ మామ్, బాల మదార్, మౌలాలి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కనిగిరి మనోహర్‌రావు, పాలూరి సత్యం, ఈదర రవికుమార్, చింతలపూడి వాసుదేవరావు, ముదిరాజ్ సంఘం నాయకులు ఇండ్ల ఇండ్ల కోటేశ్వరరావు,ఈర్ల విజయరామరాజు, వాల్మీకి సంఘ నాయకులు చొప్పరపు తిరుపతయ్య, గడ్డి నరసింహులు, కొబ్బరి బొందాలు సుబ్బారావు, యాదవ సంఘం నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, చింతం పెద్ద శీను, చీర్ల నాగ, సూర్య బలిజ సంఘం నాయకులు చెరుకూరి నరసింహారావు, సీదా విశ్వేశ్వరరావు, మద్దెల ఆంజనేయులు, మేదర సంఘ నాయకులు వీర నరసింహులు, గౌడ సంఘ నాయకులు బ్రహ్మం గౌడ్, కెవిఎస్ గౌడ్, శాలివాహన సంఘం నాయకులు ఆంజనేయులు, రజక సంఘ నాయకులు చిలకపాటి లక్ష్మయ్య, వడ్డెర సంఘ నాయకులు రత్తయ్య, మైనారిటీ సంఘ నాయకులు ఎస్ కే జానీ, నజీముద్దీన్, జంగం సంఘ నాయకులు బాలయ్య, దొమ్మర సంఘం నాయకులు అన్నపరెడ్డి కొండయ్య, ప్రసాద్, ముదిరాజ్ సంఘం నాయకులు ఈర్ల విజయరామ రాజులతో పాటు పలు సంఘాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం సేవలు అభినందనీయం

ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ శాఖకు 40 ఏళ్లపాటు విశేషంగా సేవలందించి పదవి విరమణ పొందుతున్న సుబ్రహ్మణ్యం సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు.ఆదివారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో పోలీస్ శాఖ ఏ.ఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన కె.వి.సుబ్రహ్మణ్యంను జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు.బాపట్ల జిల్లా చిన్నగంజాంలో 1962లో జన్మించిన కె.వి.సుబ్రహ్మణ్యం 1984 సంవత్సరంలో పోలీస్ శాఖలో ప్రవేశించి 1993 సంవత్సరం వరకు ఏపిఎస్‌పి విభాగంలో పోలీస్ కానిస్టేబుల్‌గా సేవలు అందించారు. తదనంతరం 14 సంవత్సరాల పాటు ఎక్సైజ్ శాఖలో సేవలందించి 2007వ సంవత్సరంలో కన్వర్షన్‌లో భాగంగా ప్రకాశం జిల్లాలోని ఏ.ఆర్ విభాగానికి నియమించబడ్డారు.2012లో ఏ.ఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు.2022వ సంవత్సరంలో నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాకు కేటాయించబడ్డారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏ.పి.ఎస్.పి కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖలో ప్రవేశించి సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో సేవలందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ,ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని,ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి తెలపవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈసన్మాన కార్యక్రమంలో వెల్ఫేయిర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మూడి రమణయ్య

విశాలాంధ్ర - సీఎస్‌పురం : ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసే విద్యార్థిని విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులలో మూడి రమణయ్య అగ్రగణ్య స్థానంలో ఉంటారని సీఎస్‌పురం ఎంఈఓ జే ప్రసాదరావు తెలియజేశారు. కొండబోయినపల్లి ప్రధానోపాధ్యాయులు మూడి రమణయ్య ఉద్యోగ విరమణ సన్మాన సభ కొండ బోయినపల్లి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఏవెంకట నదియా అధ్యక్షతన పి మాల కొండయ్య ఆధ్వర్యంలో సీఎస్‌పురం ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ జే ప్రసాదరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ సహజమే అని మూడి రమణయ్య తన ఉద్యోగ జీవి తంలో చక్కగా పనిచేశారని కొనియాడారు. సీఎస్‌పురం ఎంఈఓ-2 రాజాల కొండారెడ్డి మాట్లా డుతూ మూడి రమణయ్య రెండు జిల్లాలలోనూ మంచి పేరు ప్రఖ్యాతలు పొందారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మూడి రమణయ్యని ప్రశంసించారు. ఉపాధ్యాయ జీవితంలో మూడి రమణయ్య నిబద్ధతతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాసులు తెలియజేశారు. ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సార్ చక్కగా చేశారని ప్రశంసించారు. బోయమడుగుల ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి సర్పంచ్ బొట్ల చిరంజీవి మూడి రమణయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు చప్పిడి సుబ్బయ్య, మిరియం వెంకటేశ్వర్లు, భువనగిరి వెంకటయ్య, పీ వెంకటేశ్వరరెడ్డి, పాములపాటి నరసయ్య, హుస్సేన్ రెడ్డి, మితేకాల గురవయ్య, అంబాల చిన వెంకట రెడ్డి, మురార్జీ, లాయర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్, పి రాజ్ కుమార్, కమ్మనేతి వెంకటేశ్వర్లు, జేఎస్ ఆనంద్ బాబు, జీ రామకృష్ణ, చెన్నయ్య, రవీంద్ర, సతీష్, శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఇర్ల కొండయ్య, పఠాన్ నాయబ్ రసూల్, కుటుంబ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దళితనేత నీలం చొరవతో బ్యార్నీ కూలీల సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - ఒంగోలు : దళిత కూలీలకు - పొగాకు బ్యార్నీ యజమానులకు మధ్య తలెత్తిన సమస్యను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పరిష్కరించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం బుచ్చి బాపనపల్లి, ప్రకాశం జిల్లా దొనకొండ మండలం నారాసింహపల్లి, మార్కాపురం మండలం కందివారి పల్లి గ్రామాల నుండి, 11 జతల దళిత కూలీలు, ఒక మేస్త్రి పొట్ట చేత పట్టుకొని ఒంగోలు పట్టణ శివారు కొత్త మామిడిపాలెం గ్రామంలో పచ్చాకు పనికి వచ్చారు. జతకు రూ.1,70,000 కూలి మాట్లాడుకున్నారు. మేదరమెట్ల హరికృష్ణ, బాల కృష్ణ, రామ్మూర్తి బార్నీలలో మూడు నెలలపాటు పచ్చాకు పనిచేశారు. పని చేయించుకున్న బ్యార్ని యజమానులు దళిత కూలీల డబ్బులు జతకు లక్ష డెబ్బై వేలు ఇచ్చేందుకు నిరాకరించారు. మాట్లాడు కుంది రూ. 1,70,000 రూపాయలు కాదని రూ.1,50,000 రూపాయలు అని పేచి పెట్టారు. కూలి అడిగిన దళితులను అవమానించారు. దీంతో దళిత కూలీలు అత్యవసర పోలీస్ సహాయం డయల్ 100 కు శనివారం ఫోన్ చేశారు. డయల్ 100 కు ఫోన్ పోయింది గాని, దళిత కూలీలకు న్యాయం దొరకలేదు. వారంతా ఎస్సీలు కావడంతో వారికి ఎదురైన శ్రమలను, అవ మానాలను తెలుసుకు న్నారు. సీఐ భక్తవత్సలరెడ్డితో మాట్లా డారు. తనకేమీ తెలి యదని సీఐ చెప్పారు, 100 ఎస్పై పున్నారావును పిలిపిం చి మాట్లాడారు. ఫిర్యాదు చేయందే దళిత కూలీలకు న్యాయం జరగదని భావిం చిన నీలం నాగేంద్ర రావు కనీస స్పందన కూడా లేకుండా పోయింది. దీంతో దళిత కూలీలు ఆదివారం ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్కు వెళ్లారు. అక్కడ కూడా వీరిని పట్టించుకున్న వారు లేరు. దీంతో దళిత కూలీలు మార్కాపురం ప్రాంత దళిత నాయకుడు జనుమాల నాగయ్యకు ఫోన్ చేసి, బ్యార్ని యజమానులు డబ్బుల దగ్గర పేచీ పెట్టారని, పోలీస్ స్టేషన్లో ఎవరూ పలకటం లేదని చెప్పారు. వెంటనే జనుమాల దళిత నాయకులు నీలం నాగేంద్ర రావుకు ఫోన్ చేసి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన నీలం నాగేంద్రరావు, ఒంగోలు పోలీస్ స్టేషన్కు వెళ్లి బాధిత కూలీలను విచారించారు. గుడ్ఫ్రైడే రోజు నుంచి ఈస్టర్ పండగ వరకు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాలూకా పోలీస్ స్టేషన్ కు దళిత కూలీల తరఫున నీలం నాగేంద్రరావు వచ్చి, తమపై ఫిర్యాదు చేశారని తెలుసు కున్న బార్నీ యజమానులు హుటాహుటిన పోలీస్ స్టేషన్ కు వచ్చారు. డబ్బులు ఇస్తామని, కేసు పెట్టవద్దని నీలం నాగేంద్రరావును కోరారు. బ్యార్నీ యజమా నులు, దళిత కూలీలతో మాట్లాడి, దళిత కూలీలకు రావలసిన డబ్బులను బ్యార్ని యజమానుల నుంచి ఇప్పించి, ఈస్టర్ పండగ రోజు దళిత కూలీల సమస్యను పరిష్కరించారు. బాధిత దళిత కూలీలు, మేస్త్రి డోల చిన్నప్ప దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, కాకుమాను రవి, జనుమాల నాగయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

నేను లోకల్ ... ఆశీర్వదించండి : శివప్రసాదరెడ్డి

విశాలాంధ్ర - దర్శి : దర్శి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతు న్నారు. నేను లోకల్ ఆశీర్వాదించి అందరించి గెలి పించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆదివారం నగర పంచాయితీ పరిది లోని హ్యాపీ హోమ్స్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఇంటింటికి ప్రచారంలో జిల్లా పరిషత్ చైర్మన్ బుచేపల్లి వెంకా యమ్మ, శివప్రసాద్రెడ్డి సతీమణి నందిని ప్రచా రంలో ఆకర్షణయంగా నిలి చారు. ఈసందర్భంగా శివప్రసాదరెడ్డి మాట్లా డుతూ దర్శి నియోజకవర్గం బూచేపల్లి అడ్డా అని అన్నారు. అభివృద్ధిలో నడిచిన వ్యక్తి జగన్ ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు. జగన్ మోహన్రెడ్డి ప్రవేశం పెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓటు వెయ్యాలని అన్నారు. బూచేపల్లి కుటుంబం ప్రజా సేవ కోసం రాజకీలోకి వచ్చానని అన్నారు. నియో జకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేస్తా నని ఓటు వేయాలని అన్నారు. చైర్మన్ వెంకాయమ్మ మాట్లాడుతూ పేదలకు అండగా ఉండే బుచేపల్లి కుటుంబానికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ సోముదుర్గ రెడ్డి, నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీకొరివి ముసలయ్య, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం అంజాద్ను కలిసిన షంషేర్ అలీ

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్భాషను ఆదివారం వారి కార్యాలయంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీ బేగ్ మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అంజాద్ భాష రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్గా బాధ్యత లను చేపట్టిన షంషేర్ అలీ బేగ్ను అభినందించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడాలని అలాగే వైసిపి ప్రభుత్వం గత ఐదు సంవ త్సరాల కాలంలో అమలు పరచిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అంజాద్భాష డాక్టర్ అలీబేగ్ కు సూచిం చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సయ్యద్ డాక్టర్ సయ్యద్ మక్బూ ల్ భాష, పట్టణ ముత్తవల్లి అసోసియేషన్ అధ్యక్షులు షఫి, జామియా మసీదు ముత్తవల్లి మీర్జా సబ్దర్ అలీబేగ్, మార్కాపురం పట్టణానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు ముఫ్తీయా జుబైర్ అహమ్మద్, జిలానీ బేగ్ పాల్గొన్నారు.

బాలికలకు పౌష్టికాహారం, రంజాన్ కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర - మార్టూరు : పేదరికంలో ఉన్న ముస్లిం బాలికలు పోషకాహార లోపం వలన అనారోగ్యా నికి గురవుతున్నారని వారిని గుర్తించి 10నుంచి 18సంవత్సరాలలోపు బాలిక లకు పోషకాహారం రంజాన్ కిట్స్ను ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ జివి మోహన్రావు అందించారు. బాలికల సంరక్షణ ధ్యేయంగా రంజాన్ పండుగ సందర్భంగా 100 మంది పేద కుటుంబాల బాలికలకు పోషకాహారం అందించామని జీవి అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు సాంబశివరావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణను గెలిపించండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి జగనన్నను మరల సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని హాజీపురం,కొత్త సీతారాంపురం గ్రామా ల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దద్దాల నారాయణను , ఒంగోలు వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, ఓటువేసి గెలిపించాల న్నారు. సంక్షేమ పథకాలు అందరికి అందాలంటే వైసీపీని గెలిపించాలన్నారు. సీఎం జగన్ చేసిన మేలును చూసి ఓటు వేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,వైస్ సర్పంచ్ వెంకట రెడ్డి,ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, ఏఎంసి మార్కెట్ యాడ్ డైరెక్టర్, వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కస్తాల బాలాజీ,గురు ప్రసాద్,పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ ఆరాధనలు

విశాలాంధ్ర - కొనకన మిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో ఈస్టర్ పర్వ దినాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కొనకనమిట్లలోని షారోన్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ కోలా రవికుమార్ ఎదురాళ్లపాడు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ కిషోర్ కుమార్ తువ్వపాడు పాడు బిలీవర్స్ చర్చిలో నాగప్రసాద్ పెదారికట్ల ఆర్సీఎం చర్చి లో నాగరాజు కుంట బాప్టిస్ట్ చర్చి చిన్నారి కట్ల గొట్లగట్టు చినమనగుండం తదితర గ్రామాల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో ఈస్టర్ ఆరాధనలు నిర్వహించారు. క్రీస్తు పునరుద్ధాన సందేశాలనుపాస్టర్లు వినిపించారు. మహిళలు ప్రత్యేక పాటలు పాడారు. ఈ సందర్భంగా క్రీస్తు మరణించి తిరిగి లేచి మనందరికీ పునరుద్దాన బలాన్ని శక్తిని ఇచ్చారని మరణాన్ని జయించిన యేసు ప్రభు వును ఆత్మతోను సత్యంతోను ఆరాధించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చలలో మధ్యాహ్నం ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర - మార్కాపురం టౌన్ : గుడ్ ఫ్రైడే రోజున మరణించిన యేసుక్రీస్తు సజీవముగా లేచి పునరుత్థా నుడైన రోజుని ఈస్టర్ పండుగగా క్రైస్త వులు కొనియాడతారనీ ఆర్ సి ఎం చర్చి ఫాదర్ ఏ జాన్ అన్నారు. శనివారం అర్ధ రాత్రి జరిగిన ప్రార్థనలో ఆయన సందేశం ఇస్తూ క్రీస్తు పునరుత్థాడు కావడం వలన సమస్త మానవాళి పాపములపై విజయం సాధించారని, అలాగే మరణంపై అంధకార శక్తి అయిన సైతానుపై విజయం సాధించా రన్నారు. ఈ విజయం కేవలం ఏసుక్రీస్తు సాధించిన విజయం మాత్రమే కాదని ఇది సమస్త మానవాళి సాధించిన విజయంగా అభివర్ణించారు. పలువురు గీతాలాపన చేస్తుండగా దీపకాంతుల నడుమ భక్తులు ప్రత్యేక పూజలు చేస్తుండగా ఫాదర్ జాన్ పలు పూజా సాంఘ్యములు ఆచరించారు. ఈ కార్యక్రమంలో కన్య స్త్రీలు పీటర్ ఫిలో అఖిల శిరీష ఉపదేశి జయన్న గుడి పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

విశాలాంధ్ర- ఒంగోలు : స్థానిక జేఎంజె చర్చి ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. తొలుత కొండపైన జేఎంజె చర్చి సీనియర్ పాస్టర్ ఆగస్టిన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మధ్యాహ్నం చర్చి ఆవరణంలో బైబిల్ టీచర్ అషేర్ పాల్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె ఎంజె చర్చి సెక్రటరీ స్వరూప్ కుమార్, ట్రెజరర్ జెరూష రవికుమార్, కమిటీ సభ్యులు కే రవి, కే మాధురి, డీజే ఆశీర్వాదం, కే సత్య కుమారి, కె ప్రణయ్ సెబాస్టియన్, పి సుజాత, టీ సుమతి, పవిత్రన్, పీటర్ బాబు, సోమయాజులు, అరుణ్ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గిద్దలూరు : పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో నిర్వ హించిన ఈస్టర్ పండుగ వేడుక లలో చర్చి పాస్టర్ల ఆహ్వానం మేరకు గిద్దలూరు వైసీపీ నేత పిడతల ప్రవీణ్కుమార్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పిడతల ప్రవీణ్ కుమార్రెడ్డి పాల్గొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ఆయన అడుగు జాడలే మనందరికీ ఆదర్శమని ప్రవీణ్ కుమార్రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్ ప్రతాప్, అబ్రహం, ఎం.వెంకటరామిరెడ్డి, రంగారెడ్డి, వెంకట్ రెడ్డి, జుల్ఫుల్లా ఖాన్ , వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పెద్దింటమ్మ కల్యాణ మండపంలో రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైసీపీ సీనియర్ నాయకులు గాదె మధుసూన్ రెడ్డి సందర్శించి అందిస్తున్న వైద్యసేవలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ విజయవాడ యూనియన్ హాస్పిటల్ డాక్టర్ ఎన్.మహేంద్రరెడ్డి, ఎన్ఆర్ఐ హాస్పిటల్ మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.తనుజలను పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నం దుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాపట్ల నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రెడ్డి సేవా మిత్ర సభ్యులు మధుసూదన రెడ్డిని దృశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కల్లం హరినాథరెడ్డి, మోదుగుల బసవపున్నారెడ్డి, న్యాయవాది పిట్ల శ్రీనివాసరెడ్డి, దేగల రవి రెడ్డి, జడ్పీటీసీలు పిట్ల వేణుగోపాల్ రెడ్డి, గోవతోటి విజయ్,నంగు గోవర్ధన్ రెడ్డి,పిట్ల వసంతరెడ్డి,మస్తాన్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

ముత్తుముల సమక్షంలో టీడీపీలోకి 30 కుటుంబాలు

విశాలాంధ్ర - గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో కృష్ణంశెట్టి పల్లె పంచాయితీ అక్కలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వార్డు మెంబర్ చిలకల పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి కండు వాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో స్థానిక నాయకుడైన అశోక్‌రెడ్డిని గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీలో చేరిన బిల్లా వెంకటేశ్వర్లు, సిద్దబో యిన రమణ, నర్రా కాశిరెడ్డి, కందుల రంగస్వామి రెడ్డి, నుసుం రంగారెడ్డి, కంచర్ల నెమలి గుండం, తమ్మి శెట్టి సంజీవ కుమార్, మాదెం చిన్న రం గారెడ్డి, నాలి సుబ్బయ్య, ఉప్పు రంగస్వామి, మాదెం పిచ్చిరెడ్డి, నాలి హరి, యడ పల్లి చిన్నరంగయ్య, చిన్న పురెడ్డి కృషా రెడ్డి, విశ్వనా థరెడ్డి, చవ్వా సుబ్బారెడ్డి, బొగ్గు నాగేం ద్ర, తమ్మిశెట్టి వెంకటరమణ, అంకిరెడ్డి, భీమవరం రామాంజ నేయులు, చిలకల ఎల్లారెడ్డి, కర్నాటీ బాలంకిరెడ్డి, మండల టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

తొమ్మిది సంక్షేమ పథకాలతో అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొమ్మిది గ్యారంటీ సంక్షేమ పథకాలతో ప్రజల అభివృద్ధి సాధ్య మవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం శామ్యూల్ మోజెస్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పథకాలను వివరించారు.ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలు అమలు విషయంలో జరుగుతున్న అన్యా యాన్ని గురించి తెలిపారు.మత సామరస్యం నెలకొల్పేలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించా లన్నారు.అనంతరం మండలంలోని బుర్లవారిపాలెంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్రెద్దుల సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భైరవకోనను సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర - సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ది పుణ్యక్షేత్రమైన భైరవకోనలోని శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానమునకు భక్తులు, అధికారులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. నెల్లూరు జిల్లా గొల్ల కందుకూరు గ్రామం ఎంపీయూసీ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీ భైరవేశ్వర స్వామిని, త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, నగరేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు ఆలయ చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్రా నారాయణరెడ్డి సూచనల ప్రకారం ఆలయ సిబ్బంది భక్తులకు, విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాలలో అర్చక బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెంగపల్లిలో నీటిసమస్య పరిష్కారం

విశాలాంధ్ర- హనుమంతునిపాడు : మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ నందు వెంగపల్లి గ్రామంలో ప్రజలు ఎండాకాలంలో బోర్లు ఎండిపోయి నీటికి ప్రజలు ఇబ్బందిపడుతున్న విషయం తెలుసుకొన్న తిమ్మారెడ్డిపల్లి గ్రామస్తులు కనిగిరి ఏఎంసీ మార్కెట్ యాడ్ డైరెక్టర్, వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ కస్తాల బాలాజీ తన సొంత నిధులతో వెంగపల్లి గ్రామ ప్రజలకు నీటి ట్యాంకర్ల ద్వారా నీళ్లను అందించి గ్రామ ప్రజలకు నీటి సమస్యలను తీర్చారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే సమస్యను అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.

గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా : ఉగ్ర

విశాలాంధ్ర - పామూరు : ఐదు సంవత్సరాల పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని కనిగిరి మాజీ శాసనసభ్యులు, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని చింతలపాలెంలో కేతు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంకేపల్లి గోపిరెడ్డితో పాటు పలుకుటుంబాలు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో ఆది వారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాబోయే ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించండి. గెలిచిన తర్వాత నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా నని డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సీఎస్‌పురం, పామూరు సింగిల్విండో అధ్యక్షులు బోయల్ల నారాయణరెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, చింతలపాలెం పాలెం మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర - హనుమంతునిపాడు : మండల పరిధిలోని వాలిచర్ల పంచా యితీ అప్పల రెడ్డిపల్లి గ్రామంలో కనిగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శంఖారావం-సూపర్ సిక్స్ పథకాల గురించి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి క్యాలెండర్ పంపిణీ చేస్తూ కనిగిరి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీను వాసులురెడ్డి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం నాయకులు దేవి రెడ్డి రఘునాథ కాశిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి,గాయం రామిరెడ్డి, సానికొమ్ము శ్రీనివాసులురెడ్డి, చావలి చిన్న వెంకటేశ్వర్లు,దేవి రెడ్డి రాజా రామిరెడ్డి,కూరాకు బాల నారాయణ యాదవ్, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య,గంగిరెడ్డి రమేష్ రెడ్డి,చలికినీడి రాజేష్, బేతం ఏస్కేల్,పగడాల శ్రీరాములురెడ్డి,పోతురాజు వీరబ్రహ్మం,వాలిచర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు ఆలా బసవయ్య,గాయం కాశిరెడ్డి, సానికొమ్ము వెంకటే శ్వరరెడ్డి, సైకం వెంకటేశ్వరరెడ్డి, బైనబోయిన ఎర్రయ్య,ఓబులు కొండారెడ్డి, గంగిరెడ్డి ఆదినారాయణరెడ్డి,కోడి పిల్లల అశోక్,కత్తి సాల్మన్,కత్తి దానియేలు,షేక్ కాసింవలి,షేక్ హుస్సేన్,షేక్ గుంటూరు భాష, రేళ్ళ చక్ర,కత్తి రవి,రత్తయ్య, దమ్ము ఏసేబు,కత్తి మోజస్, రామక్కస్వారెడ్డి,కూరాకు నాగేశ్వరరావు, ప్రభయ్యా, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకటరావు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఏటీఎం లేక అవస్థలు

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలోని యూనియన్ బ్యాంక్ వద్ద ఏటీఎం సేవలు అందుబాటులో లేక పోవడంతో వినియోగదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక్కడ దాదాపు ఏడాదిగా ఏటీఎం సక్రమంగా పనిచేయడం లేదు. గ్రామంలో ఇదొక్కడే బ్యాంకు ఏటీఎం కావడంతో వినియోగదారులు ఎక్కువగా వస్తుంటారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన ఒమ్మెవరం, మాచవరం, రాపర్ల, మట్టిగుంట, ఈదుమూడి తదితర గ్రామాల నుంచి ఈ గ్రామానికి బ్యాంకు సేవల కోసం వస్తుంటారు. అయితే వినియోగదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరించడంలో తొలి నుంచి యూనియన్‌బాంకుకు పెట్టింది పేరు. ఇదే తర ణంలో బ్యాంకు ఏటీఎం మరమ్మతులకు గురైన పట్టించుకోకుండా వినియోగ దారులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పం దించి తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

టీడీపీలోకి 16 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - వెలిగండ్ల : మండ లంలోని బీసీ కాల నీకి చెందిన 15 కుటుంబాలు వైసీ పీని వీడి టీడీపీలో చేరారు. కనిగిరి తెలుగుదేశం ఇన్‌చార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే టీడీపీ అధికారంలోకి వచ్చినపుడే ప్రజల స్థితిగతులు మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గం క్లస్టర్ ఇన్ చార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ నియోజకవర్గం కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, కొండు విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సాల్మన్ రాజు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, మండల అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక నాయకులతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - చీరాల : అత్యధికంగా బీసీలు ఉన్న చీరాల నియోజకవర్గాన్ని మేమే పరిపాలించుకుంటామని స్థానికేతరులు అవస రంలేదని డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. ఆదివారం చీరాల గడియార స్తంభం సెంటర్లో అన్ని రాజకీయపార్టీలు స్థానిక బీసీలకే అసెంబ్లీ టికెట్ కేటాయించాలని బహిరంగ సభ నిర్వ హించారు.ఈ సందర్భంగా దేవంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర మాట్లా డుతూ వడ్డించే వాడు మనవాడు అయితే ఏ బంతిలో కూర్చున్న మనది మనకు వస్తుందని చీరాలలో స్థానికేత రులు పాలిస్తే అభివృద్ధి కుంటుపడుతుం దన్నారు. చీరాలలో అత్యధి కంగా బీసీ,ఎస్సిలు ఉంటే వలస నాయకులను తీసుకొచ్చి చీరాలలో నిలబెడుతున్నారన్నారు. స్థానిక నాయకులకు అవకాశం కల్పిస్తే చీరాల అభివృద్ధి సాధ్యపడు తుందని ఎవరో వచ్చి ఇక్కడ చేసేదేమీ లేదన్నారు. సజ్జా హేమాలత మాట్లాడుతూ చీరాల అభివృద్ధి స్థానిక బీసీల తోనే సాధ్యమౌతుం దన్నారు. చీరాల అభివృద్ధి చెందాలంటే స్థానిక నాయకులను ఎన్నుకోవా లని బీసీ, ఎస్సి, ఎస్టీలు తమ ఓటు స్థానికులకే వేసి ఆత్మ గౌరవాన్ని నిలుపుకోవాలన్నారు.ప్రజా సం ఘాల నాయకులు మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే పార్టీలకతీతంగా బీసీ,ఎస్సి,ఎస్టీలు ఐక్యంగా ఉండి స్థానిక నాయ కులను నిలబెట్టి గెలిపించుకుం దామన్నారు. ఈ కార్యక్రమంలో బలహీన వర్గాల సమాఖ్య రాష్ట్ర నాయకులు గోసాల ఆశీర్వాదం, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు' చేనేత జన సమైక్య నాయకులు మాచర్ల మోహనరావు' దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ దామర్ల శ్రీకృష్ణ,ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

విశాలాంధ్ర- పీసీపల్లి : మండలంలోని తురకపల్లి విఠలాపురం పిల్లివారిపల్లి వెలుతుర్లవారిపల్లి గ్రామాలలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోనంద యోగీశ్వరుల ఈ నెల 5వ తేదీన పుట్టినరోజు సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితికి చెందిన దుత్తలూరు కమిటీ సభ్యులు త్రైత సిద్ధాంతం భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభువు ప్రబోనంద యోగీశ్వరుల గొప్పతనాన్ని వివరించి త్రైత సిద్ధాంత అనుబంధ గ్రంథాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రసాద్, వెంకటేశ్వర్లు, పెంచలరత్నం, నరసింహులు నాగమ్మ, రమణమ్మ, మధు, రమణయ్య ఎం కొండారెడ్డి , ధనమ్మ సభ్యులు పాల్గొన్నారు.